Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టీవీ PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 314 | హైదరాబాద్ | బుధవారం 30 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

సీఎంకు సిరిసిల సవాల్



పర్యటనపై జనాగ్రహం.. హామీలపై నిలదీసేందుకు సిద్ధం

అమలు చేసి రావాలని డిమాండ్ .. హస్తంను వెంటాడుతున్న నాయకుల కొరత

బీఆర్ఎస్‌కు సవాల్ విసరడం సాధ్యమేనా?.. పొరుగు నియోజకవర్గాల నుంచి జనసమీకరణ

తలలు పట్టుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, సిరిసిల్ల)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొరివితో తలగొక్కుం టున్నారు. ఆయన బుధవారం గులాబీకి కంచుకోట అయిన సిరిసిల్లకు రావడం ఆయనకే బూమరాంగ్‌గా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన బీఆర్ఎస్‌ను ఇరకాటంలో పెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నా.. అన్ని ఆయనకే రివర్స్ అవుతున్నాయి. ఆ కోణంలోనే సిరిసిల్ల పర్యటన కూడా నిలవనుందనే టాక్ వినిపిస్తోంది. ఆరు గ్యారెంటీలతో పాటు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత వాటిని అటకెక్కించింది. ఈ నేపథ్యంలో సిరిసిల్లకు రానున్న సీఎంను జనం హామీలపై నిలదీసేందుకు సిద్ధమవుతున్నారు. వాటిని అమలు చేసిన తర్వాతే తమ సిరిసిల్లకు రావాలని డిమాండ్ చేస్తున్నారు.

గులాబీ కోటలో అంత ఈజీ కాదు..

సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వచ్చేందుకు నిధుల ఎరవేస్తున్నారు. సుమారు వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యాక్రమాలు చేపడుతారని కాంగ్రెస్ నాయకులు ఉదరగోడుతున్నారు. కేవలం అభివృద్ధి నిధులు ప్రకటించినంత మాత్రాన గులాబీ కోటలోకి ఎంటర్ కావడం అంత ఈజీ కాదని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. సిరిసిల్లలో కేటీఆర్ దశాబ్ద కాలంగా నియోజకవర్గంలో కదిలిన వ్యవస్థలు, చేనేత శ్రేణులతో ఏర్పాటు చేసుకున్న అనుబంధం, స్థానిక బలం కేవలం ఒక్క రోజు పర్యటనతో చెదిరిపోయేది కాదు. 20 ఏళ్లుగా చెక్కుచెదరని అభిమానంతో రోజురోజుకూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాఖాలో పాగా వేయడం సంగతి అటుంచితే.. కనీసం అక్కడ జనాదరణ పొందడం సాధ్యమా? అన్న ప్రశ్న ఉదయిస్తోంది.

క్షేత్రస్థాయిలో కార్యకర్తలేరీ?

సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో జనసేకరణ ఇక్కడి కాంగ్రెస్ నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది. భారీ స్థాయిలో ఇక్కడ సభ నిర్వహించాలని నిర్ణయించినా జనం సభకు వచ్చేందుకు సుముఖంగా లేరు. కారణం వారికి బీఆర్ఎస్‌తో.. తమ ప్రియతమ నాయకుడు కేటీఆర్‌తో ఉన్న అనుబంధం అలాంటిది. దీంతో పక్క నియోజకవర్గాల నుంచి జనసమీకరణకు కాంగ్రెస్ నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అలా చేద్దామన్నా ఇక్కడ నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ద్వితీయ శ్రేణి నాయకులు, కిందిస్థాయిలో కార్యకర్తల కొరత స్పష్టంగా ఉంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సవాల్ విసిరే స్థాయి స్థానిక కాంగ్రెస్ నేతలు ఈ స్థానాల్లో లేకపోవడం పెద్ద మైనస్. ఎంత సీఎం స్వయంగా వెళ్లి రూ. 1000 కోట్ల అభివృద్ధి పనులను ప్రకటించినా, వాటిని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే స్థానిక క్యాడర్ లేకపోతే ఆ నిధుల ప్రభావం సీఎంకు సానుకూలంగా మారడం కష్టం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి తోడు చేనేత కార్మికుల పెండింగ్ బకాయిలు, సబ్సిడీలను పునరుద్ధరించాలని కేటీఆర్ కౌంటర్ డిమాండ్లు లేవనెత్తుతుండటంతో కాంగ్రెస్ ముం దస్తు ప్రణాళికలకు గట్టి పోటీ ఎదురవుతోంది.

ప్రభుత్వ వ్యతిరేకత

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు స్థానికంగా ఏ మేరకు అమలవుతున్నాయనే ప్రశ్నకు కూడా సీఎం సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. ఉచిత హామీల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని బీఆర్ఎస్ ఇప్పటికే అస్త్రంగా మార్చుకుంది. సిరిసిల్లలో అభివృద్ధి పనులను కాంగ్రెస్ వేగవంతం చేసినా, హామీల అమల్లో అసంతృప్తి ఉంటే ప్రజలు వెంటనే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారని చెప్పలేము. భారీ బహిరంగ సభలు, నిధుల వరద కురిపించినా జనం నుంచి సీఎం సభకు పెద్దగా సానుకూలత కనిపించకపోవడంతో కాంగ్రెస్ కేడర్ డైలమాలో పడిపోయింది. ఎం చేయాలో తెలియక దిక్కుతోచకుంది.

సీఎం సభకు రాకుంటే ఫైన్

మహిళా సంఘాలకు టార్గెట్

(ప్రజాతీర్పు ప్రతినిధి, సిరిసిల్ల)

సిరిసిల్లలో రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నేతలంతా అష్టకష్టా లు పడుతున్నారు. మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ముఖ్య నేతలు వారం రోజులుగా అక్కడే మకాం వేశారు. సిరిసిల్లలో ఎటు చూసినా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే కనిపిస్తుండటం, ప్రజల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో సభ సక్సెస్ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మహిళా సంఘాలకు ప్రత్యేక టార్గెట్లు పెట్టినట్లు సమాచారం. మహిళా సంఘాల నుంచి వచ్చే వారు ఇందిరమ్మ చీరలు కట్టుకుని రావాలని ఆదేవాలు జారీ చేసినట్లు తెలిసింది. సభకు రాని వారికి రూ. 500 నుంచి రూ. 1500 వరకు జరిమానా విధిస్తామని బెదిరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సభకు పెద్ద సంఖ్యలో జనాలను తీసుకురావాలని సిరిసిల్లలో నాయకులకు, అనుబంధ సంఘాలకు ఇప్పటికే అల్టిమేటమ్ జారీ చేశారు.



సీఈసీని తక్షణమే తొలగించాలి

- వెంటనే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలి
- 13.30 కోట్ల ఓటర్ల పేర్లు పునరుద్ధరించాలి
- ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరిగింది
- సీడబ్ల్యూసీలో కాంగ్రెస్ తీర్మానం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 (ప్రజాతీర్పు)

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్

-2వ పేజీలో

క్యాన్సర్ మందులపై 10 రెట్ల మార్జిన్ దారుణం

- సుప్రీం కోర్టు ఆగ్రహం
- రూ.2,700 మందును రూ.27 వేలకు విక్రయించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 (ప్రజాతీర్పు)

క్యాన్సర్ మందులపై ఆసుపత్రులు భారీగా ధరలు పెంచి విక్రయించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైలర్‌కు రూ.2,700కే లభించే క్యాన్సర్ మందును కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.27,000 ఎంఆర్‌పీతో

-2వ పేజీలో

ఈ ప్రశ్నలకు జవాబివ్వండి..

సీఎంకు కేటీఆర్ సవాల్.. బహిరంగ లేఖ విడుదల



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు. అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రైతన్నకు ఇచ్చిన మాట ఏమైంది?

రైతుబంధును రూ. 15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ. 2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు.

అభివృద్ధి, విద్య, సంక్షేమంపై ప్రశ్నల వర్షం

బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ. 400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ. 1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ. 40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆసరా పెన్షన్లను రూ. 4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ. 82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరారు. చైతన్యానికి ప్రతీక అయిన సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ప్రజల పక్షాన తాము లేవనెత్తిన ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి, తన పర్యటనకు సార్థకత చేకూర్చాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ. 3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ. 20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు. "నేతన్నల బకాయిలు రూ. 60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ. 5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు.

రాజ్యాంగంపై నమ్మకం లేకనే దళితులపై వివక్ష

- ఖర్గేకు అవమానం దళితుల ఆత్మగౌరవానికి సంబంధించినది
- ఢిల్లీలో దళిత – ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, సెప్టెంబరు 29 (ప్రజాతీర్పు)

: భారత రాజ్యాంగంపై నమ్మకం లేకపోవడం వల్లే దేశంలో దళితులు, ఆదివాసీలపై వివక్ష కొనసాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హల్వాసీలో జరిగిన అవమానం ఒక్క వ్యక్తికి సంబంధి ంచినది కాదని.. దేశంలోని దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని అన్నారు. దళితులు, ఆదివాసీల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో

-2వ పేజీలో



వర్షాలు లేక పంటలు పాయె..

అదనపు ధరలతో బాదుడు ఆయె!

- నర్సంపేటలో ఫర్టిలైజర్ వ్యాపారుల దోపిడీ
- డి ఏ పి బస్తాపై అదనపు పైసలువసూలుచేస్తున్నారని రైతన్నల ఆగ్రహం

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రజాతీర్పు ప్రతినిధి





ఒకవైపు ఆశించిన మేర వర్షాలు కురవక, ఎండిపోతున్న పంటలను చూసి కడుపుకోతను అనుభవిస్తుంటే.. మరోవైపు ఎరువుల దుకాణాదారుల అవతారాలు రైతన్నల నడ్డి విరుస్తున్నాయి. నర్సంపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రూ. 1,350 బస్తాకు.. అదనంగా బాదుడు!లి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డి.ఎ.పి బస్తా ధర రూ. 1,350 ఉండగా, నర్సంపేటలోని కొన్ని ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలు ప్రింట్ రేటు కంటే అదనంగా డబ్బులు (బస్తాకు రూ. 50 వరకు) వసూలు చేస్తున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు పండక, పెట్టుబడులు రాక దిక్కుతోచని స్థితిలో ఉన్న తమపై ఈ అదనపు భారం ఏంటని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.మా కష్టాలు తీరేది ఎప్పుడు? “కాలం కలసిరాక పంటలు ఆగమైపోతున్నాయి. విత్తనాలు, ఎరువులు కొందామంటే దుకాణాదారులు చెప్పిందే రేటుగా మారింది. అధికారులు పర్యవేక్షించకపోవడంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా అదనపు పైసలు గుంజుతున్నారు. రైతన్నల జీవితాలు బాగుపడేది ఎప్పుడు? మా కష్టాలు తీరేది ఎప్పుడు?“ అని పలువురు రైతులు ఆవేదనతో వాపోతున్నారు.అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి! అదనపు ధరలకు ఎరువులు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్న ఫర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రజలు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్సులను రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని నర్సంపేట పరిసర ప్రాంతాల రైతన్నలు వేడుకుంటున్నారు.

సీఈసీని తక్షణమే తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరింది. దేశంలో ఎన్నికల ప్రక్రియలో ‘మ్యాచ్ ఫిక్సింగ్’ జరుగుతోందని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) మంగళవారం తీర్మానం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. సీఈసీపై ప్రధాని నరేంద్ర మోడీ ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలని కోరారు. ఓటర్ల జాబితాల్లో చేసిన కీలక మార్పులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాలు, సంబంధిత వివరాలను సులభంగా అర్థమయ్యే రీతిలో, సకాలంలో అందించాలని కోరారు. ఓటర్ల జాబితాల్లో తీవ్రమైన వ్యత్యాసాలకు ఆధారాలు లభించిన ప్రాంతాల్లో స్వతంత్రంగా, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ చేపట్టాలని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన ప్రతి వ్యక్తికీ తప్పనిసరిగా సమాచారం అందించి.. నిర్ణయాన్ని సవాలు చేసేందుకు అప్పీల్ అవకాశం కల్పించాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కీలక సమాచారం, నిర్ణయాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని ఖర్గే అన్నారు. ప్రతి ఓటరు తన ఓటు సురక్షితంగా ఉందనే నమ్మకంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందన్నారు. ఇది కేవలం ఎన్నికల్లో గెలుపోటములకు సంబంధించిన అంశం కాదని.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తిమంతుడు సాధారణ ఓటరేనని ఖర్గే వ్యాఖ్యానించారు.

వీధి నుంచి పార్లమెంట్ వరకు పోరాటం

ఓటర్ల జాబితాలు పారదర్శకంగా ఉండాలని, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలని, ఎన్నికల సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని ఖర్గే అన్నారు. ఈ అంశంపై వీధి నుంచి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ తన ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఖర్గే పేర్కొన్నారు. సీఈసీ వ్యవహరించిన తీరు ఏకపక్షంగా, సక్రమంగా లేదని వారు అభిప్రాయపడినట్లు ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా కొనసాగడానికి అర్హత కోల్పోయారని అన్నారు.

ఓటు చోరీపై రాహుల్‌కు మద్దతు

‘ఓటు చోరీ’ అంశాన్ని రాహుల్ గాంధీ లేవనెత్తడాన్ని ఖర్గే సమర్థించారు. యువత ఓటు హక్కును ప్రభావితం చేసేలా ఫారం-6 నిబంధనల్లో మార్పులు చేశారని ఆయన ఆరోపించారు. వచ్చే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన అవసరం ఉందని ఖర్గే అన్నారు.

14సార్లు అభ్యంతరాలు

ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇటీవల వచ్చిన వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ ఈ డిమాండ్లు చేసింది. అయితే ఈ అంశంపై ఎన్నికల సంఘం స్పందిస్తూ.. సంస్థలో సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు, సూచనలు వ్యక్తం కావడం సాధారణ ప్రక్రియలో భాగమేనని స్పష్టం చేసింది. కమిషన్ జారీ చేసే అన్ని ఉత్తర్వులు చట్టపరమైన ప్రక్రియలకు అనుగుణంగానే ఉంటాయని పేర్కొంది.

ఈవీఎంలు, ఓటర్ల జాబితాల్లో ‘మ్యాచ్ ఫిక్సింగ్’

ఎన్నికల ప్రక్రియపై సీడబ్ల్యూసీలో రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలుదేశంలో ఎన్నికల ప్రక్రియను ఈవీఎంలు, ఓటర్ల జాబితాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కేవలం ప్రతిపక్ష పాత్రకే పరిమితం కాకుండా ‘ప్రతిఘటన’ మార్గంలోనూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంగళవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటాన్ని కొనసాగించాలని ఆయన సూచించినట్లు పేర్కొన్నాయి. ఎన్నికల ప్రక్రియలో రెండు రకాలుగా అవకతవకలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఒకటి ఈవీఎంలకు సంబంధించినదైతే.. మరొకటి ఓటర్ల జాబితాల్లో ఉద్దేశపూర్వకంగా మార్పులు చేయడమని ఆయన పేర్కొన్నట్లు తెలిపాయి. 2024 ఎన్నికల ప్రక్రియపై కూడా రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 డిసెంబర్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా తీసుకొచ్చిన చట్టంపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

‘ఓటు చోరీ’పై విస్తృత ప్రచారం

హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ కాంగ్రెస్ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మీడియా, సంపాదకీయాల్లోనూ చర్చకు వస్తున్నాయని రాహుల్ పేర్కొన్నట్లు సమాచారం. కాంగ్రెస్ వాస్తవాలు, ఆధారాలతో చేసిన ప్రజెంటేషన్ల కారణంగా గత రెండేళ్లలో ఈ అంశంపై ప్రజా చర్చలో మార్పు వచ్చిందని ఆయన చెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

జ్ఞానేశ్ కుమార్‌కు నైతిక హక్కు లేదు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. గ్యానేశ్ కుమార్‌కు సీఈసీగా ఒక్కరోజు కూడా కొనసాగేందుకు నైతిక హక్కు లేదని అన్నారు. ఎస్ఐఆర్ విషయంలో ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు నైతిక బాధ్యత ఉందని ఆరోపించారు. అందుకే ప్రధాని రాజీనామాను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

క్యాన్సర్ మందులపై

10 రెట్ల మార్జిన్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

విక్రయించడాన్ని ప్రస్తావిస్తూ.. “ఇది దారుణం. పూర్తిగా దారుణం” అని వ్యాఖ్యానించింది. అన్ని రకాల మందులపై 16 శాతం మార్జిన్ విధించే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సూచించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం మంగళవారం మందుల ధరల నియంత్రణకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. రిటైలర్‌కు రూ.2,700కే సరఫరా చేసే క్యాన్సర్ మందుకు ఎంఆర్‌పీ రూ.27,000గా ఎలా నిర్ణయిస్తారు?’ అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ భారీ వ్యత్యాసం వల్ల లాభం ఎవరికి వెళ్తోందో తేలాల్సి ఉందని పేర్కొంది.

16 శాతం మార్జిన్ ఎందుకు కాదు?

అత్యవసర, అనవసర మందులుగా విభజించకుండా అన్ని మందులపై ఎంఆర్‌పీకి 16 శాతం మార్జిన్ విధించే అంశాన్ని పరిశీలించాలని జస్టిస్ సందీప్ మెహతా సూచించారు. ప్రస్తుతం డీపీసీఓ కింద 16 శాతం మార్జిన్ నిబంధన ఉన్నప్పుడు అన్ని మందులకు ఒకే విధమైన ప్రమాణం ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. ఈ వ్యవస్థలో చివరికి నష్టపోయేది పన్ను చెల్లించే సామాన్యుడేనని ధర్మాసనం పేర్కొంది. ఇక కార్పొరేట్ ఆసుపత్రులు తమకు అనుబంధంగా ఉన్న ఫార్మసీల్లోనే మందులు కొనాలని రోగులను ఒత్తిడి చేస్తున్న అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని ధర్మాసనం కోరింది. బయట నుంచి మందులు కొనుగోలు చేస్తే చికిత్సకు హామీ ఇవ్వబోమని చెప్పడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ పథకాల కింద చికిత్స పొందుతున్న రోగుల ఖర్చును చివరికి పన్ను చెల్లింపుదారులే భరిస్తున్నారని పేర్కొంది.

లాభం ఎవరికి వెళ్తోంది?

ఒక ఫార్మసిస్ట్ మానవతా దృక్పథంతో రూ.2,700కే మందు ఇస్తే.. రోగి అది అసలైన మందేనా, నకిలీదా అని అనుమానించే పరిస్థితి రావచ్చని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మందుల ధరల్లో పది రెట్ల వ్యత్యాసం ఎందుకు ఉందని, ఇంత భారీ మొత్తం ఎవరి చేతికి వెళ్తోందని ప్రశ్నించింది. ఫార్మా కంపెనీల కంటే ప్రైవేటు ఆసుపత్రులే ఈ వ్యవస్థలో లబ్ధి పొందుతున్నట్లు కనిపిస్తోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. అధికారులతో చర్చించి రెండు వారాల్లో స్పందిస్తానని తెలిపారు. సాధారణ స్టాటిన్ మాత్ర ధర రూ.40 ఉండగా.. ఆస్పిరిన్‌తో కలిపిన కాంబినేషన్ రూ.70గా ఉండటాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కార్పొరేట్ ఆసుపత్రులు పరిశ్రమల్లా వ్యవహరిస్తున్నాయని, ఇది సేవా రంగంగా కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. డ్రగ్స్ (ప్రైసెస్ కంట్రోల్) ఆర్డర్-2013, జనరిక్ మందుల ప్రిస్క్రిప్షన్, వైద్య పరికరాల ధరల నియంత్రణకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారిస్తోంది. కేసు తదుపరి విచారణను అక్టోబర్ 12కు వాయిదా వేసింది. గత సెప్టెంబర్ 22న కూడా అత్యవసర క్యాన్సర్ మందుల అధిక ధరలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మందుల ధరల నియంత్రణలో లోపాలు, అనైతిక ధరల విధానాలపై దాఖలైన పిటిషన్లను ధర్మాసనం పరిశీలిస్తోంది.

రాజ్యాంగంపై నమ్మకం లేకనే

దళితులపై వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత – – ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, అస్పృశ్యత నిర్మూలన వంటి విలువలను రాజ్యాంగం దేశానికి అందించిందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, హామీలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం దేశ పునాదులను బలహీన పర్చడమేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దళితులు, ఆదివాసీలపై వివక్షను అరికట్టేందుకు అనేక చట్టాలు తీసుకొచ్చామని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటికీ వివక్ష, అవమానాలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం ఆచరణలోనూ అమలయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖర్గే కేవలం దళిత నాయకుడు మాత్రమే కాదని, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అనేక కీలక పదవులు నిర్వహించిన జాతీయ నాయకుడని.., అలాంటి వ్యక్తి సభలో పాల్గొన్న అనంతరం హల్వానీలో ‘శుద్ధీకరణ’ కార్యక్రమం నిర్వహించడం తీవ్రంగా అభ్యంతరకరమన్నారు.

ఖర్గేకు జరిగిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరుతూ నిరసన చేపట్టారని భట్టి తెలిపారు. అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలో రాహుల్ గాంధీపైనే కేసు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అవమానానికి గురైన వ్యక్తికి న్యాయం చేయాలని కోరిన వారిపైనే కేసులు పెట్టడం సరైన విధానం కాదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలను రెండో తరగతి పౌరులుగా చూసే పరిస్థితిని అంగీకరించబోమని స్పష్టం చేశారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ‘ప్రతి రాష్ట్రానికి వెళ్దాం.. ప్రజలను చైతన్యపరుద్దాం.. మన ఆత్మగౌరవం కోసం పోరాడుదాం. ఎలాంటి అవమానాన్ని సహించబోం’ అని అన్నారు. దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా నిలబడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని భట్టి పేర్కొన్నారు.



వాతావరణ మార్పులతో డెంగీ ఉద్ధృతి

- సమీప భవిష్యత్‌లో 16-20% పెరుగుదల
- శతాబ్దాంతానికి 113% వరకు పెరగనున్న తీవ్రత
- కేరళంలో డెంగీపై అధ్యయనంలో వెల్లడి
- తాజాగా ‘జియో హెల్త్’లో ప్రచురితం

హైదరాబాద్, సెప్టెంబర్ 28, ప్రజాతీర్పు ప్రతినిధి

ఉష్ణోగ్రతలు పెరగడం.. వర్షపాతం, తేమలో మార్పులు.. వెరసి డెంగీ వ్యాప్తికి అనుకూల పరిస్థితులు పెరుగుతున్నాయి. వాటితో పాటు పసిఫిక్ మహాసముద్రంలోని ఎల్‌నినో-లానినా పరిస్థితులు కూడా డెంగీ వ్యాప్తిని ప్రభావితం చేస్తున్నాయని కేరళంలో నిర్వహించిన పరిశోధన వెల్లడించింది. అనూహ్య వాతావరణ పరిస్థితులతో డెంగీ ముప్పు ముదురుతోందని తాజా అధ్యయనం స్పష్టంచేస్తోంది. 2006-2019 మధ్య డెంగీ, వాతావరణ గణాంకాలను విశ్లేషించిన పరిశోధకులు.. రాబోయే దశాబ్దాల్లో ఈ ముప్పు గణనీయంగా పెరగవచ్చని అంచనా వేశారు. అధిక ఉద్గార పరిస్థితుల్లో సమీప భవిష్యత్‌లో 16-20 శాతానికి.. శతాబ్దాంతానికి సుమారు 113 శాతం వరకు డెంగీ కేసులు పెరగవచ్చని పేర్కొన్నారు. తక్కువ ఉద్గారాల పరిస్థితిలోనూ 46% పెరుగుదల అంచనా వేయడం గమనార్హం. ఈ అధ్యయన పత్రం తాజాగా ప్రఖ్యాత వైద్యపత్రిక ‘జియో హెల్త్’లో ప్రచురితమైంది. డెంగీ కేసులకు వర్షపాతంతో బలమైన సంబంధం ఉన్నట్లు కేరళంలో నిర్వహించిన అధ్యయనం గుర్తించింది. మే నెలలో కేసులు పెరగడం ప్రారంభమై.. జూన్, జులైలలో గరిష్ఠ స్థాయికి చేరుతున్నాయి. జూన్-సెప్టెంబరు మాసాల్లో నైరుతి రుతుపవన కాలంలోనే దాదాపు 60% డెంగీ కేసులు నమోదవుతున్నాయి. ముఖ్యంగా జూన్-ఆగస్టు మధ్య కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది. అయితే అధిక వర్షపాతం నమోదైన ప్రతి సందర్భంలోనూ.. డెంగీ వ్యాధి తీవ్రత పెరుగుతుందని కాదని.. అతిగా కురిసే వర్షాలతో దోమల లార్వా కొట్టుకుపోయే అవకాశం కూడా ఉండటంతో.. వ్యాప్తి తగ్గవచ్చని అధ్యయనం విశ్లేషించింది.

నెలల ముందే ముప్పును గుర్తించే అవకాశం

డెంగీ కేసులు భారీగా పెరిగిన తర్వాత స్పందించడం కంటే.. వాతావరణ పరిస్థితులను ముందుగానే పర్యవేక్షించి ముప్పును అంచనా వేయొచ్చని పరిశోధన సూచిస్తోంది. “ఉష్ణోగ్రత, వర్షపాతం, తేమలో మార్పులను డెంగీ కేసుల గత గణాంకాలతో కలిపి విశ్లేషిస్తే.. వ్యాప్తి పెరిగే అవకాశాన్ని కొన్ని నెలల ముందే గుర్తించవచ్చు. వర్షాకాలానికి ముందు ఉష్ణోగ్రత 30.5-32.5 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంటే.. ఆ వాతావరణం డెంగీ దోమల పెరుగుదలకు అనుకూలం. అలాగే తేమ 66-79 శాతం మధ్య ఉన్నప్పుడూ ఇదే పరిస్థితి’ అని పరిశోధకులు తేల్చారు. ఈ పరిశోధనలో అత్యంత కీలక అంశం.. ‘టైమ్ లాగ్’. ఉష్ణోగ్రతకు 2-3 నెలలు.. తేమకు 5 నెలలు.. ఎల్‌నినో సూచికకు 3 నెలలు టైమ్ లాగ్‌గా అధ్యయనంలో పేర్కొన్నారు. అంటే ‘వర్షాలు పడడానికి ముందు కాలంలో.. ఉష్ణోగ్రతలు(30.5-32.5 డిగ్రీల సెల్సియస్), తేమ(66-79 శాతం) స్థిరంగా కొనసాగినప్పుడు.. డెంగీ దోమల ఉద్ధృతి పెరిగి.. 2-5 నెలల కాలవ్యవధి తర్వాత డెంగీ జ్వరాల వ్యాప్తి అధికమవుతుంది’ అని ప్రధానంగా ఈ పరిశోధనలో కనుగొన్నారు.

ఎల్‌నినో ప్రభావం కూడా..

ఎల్‌నినో పరిస్థితుల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం-తేమ తగ్గడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పరిశోధనలో అధిక డెంగీ ఉన్న సంవత్సరాల్లో.. సగటున 40% ఎల్‌నినో పరిస్థితులతో సంబంధం కనిపించింది. మరోవైపు తక్కువ డెంగీ కేసులున్న సంవత్సరాల్లో 57% లానినా పరిస్థితులతో సంబంధం ఉన్నట్లు తేలింది. అయితే ఎల్‌నినో ఒక్కటే డెంగీ వ్యాప్తికి కారణం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

విద్యుత్ డిమాండ్ 12,044 మెగావాట్లు.

- సంస్థ చరిత్రలోనే రికార్డ్
- టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో గత రికార్డు బద్దలు


హైదరాబాద్, సెప్టెంబర్ 28, ప్రజాతీర్పు ప్రతినిధి



రాష్ట్రంలో ఎండలు వేసవిని తలపిస్తుండటంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో మంగళవారం మధ్యాహ్నం విద్యుత్ డిమాండ్ ఏకంగా 12,044 మెగావాట్లకు చేరింది. సంస్థ చరిత్రలోనే ఇది అత్యధిక డిమాండ్ కావడం విశేషం. ఈ నెల 11న నమోదైన 11,828 మెగావాట్ల రికార్డును తాజాగా అధిగమించింది. రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోనూ విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ ట్రాన్స్‌కో స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఎల్‌డీసీ) వివరాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో 19,543 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ సెప్టెంబర్ 9న నమోదైంది. సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్‌తో పాటు 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 28న 4,072 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్, 82.89 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికంగా 4,782 మెగావాట్ల డిమాండ్ మే 22న నమోదైంది. అదే రోజు 101.07 మిలియన్ యూనిట్ల గరిష్ఠ విద్యుత్ వినియోగం నమోదైంది.

వ్యవసాయానికి నిరంతర సరఫరా

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలకు, రైతులు సాగు చేస్తున్న వరి తదితర పంటలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వం నిరంతరాయంగా అందిస్తోంది. పెరుగుతున్న వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణతో సరఫరా కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముందస్తు ప్రణాళికలు, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, ప్రసార -- పంపిణీ వ్యవస్థల ఆధునీకరణతో పెరుగుతున్న డిమాండ్‌ను అంతరాయం లేకుండా తీర్చగలుగుతున్నామని పేర్కొన్నారు.డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో రైలు విస్తరణ, వ్యవసాయం, పట్టణీకరణతో భవిష్యత్‌లో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అందుకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్య పెంపు కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందస్తు ప్రణాళికలు, నెట్‌వర్క్ బలోపేతం, సమర్థవంతమైన నిర్వహణతో తీర్చగలుగుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యమని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు.



రక్త దానం చేయండి.. మరొకరికి ప్రాణం పోయండి...

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 29.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో జగిత్యాల ఐ ఎం ఏ భవన్ లో "డొనేట్ బ్లడ్ -- సేవ్ లైవ్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 25వ రక్తదాన శిబిరాన్ని మంగళవారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం రక్త దాత లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా రోడ్డు ప్రమాదాలు,ప్రసూతి,రక్తానికి సంబంధించిన వ్యాధులు ఇతర సమయాల్లో ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిరంతరం శిబిరాలు నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు.మానవ సేవ మాధవ సేవ అందరూ భావించాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్,ఐఎంఏ సెక్రటరీ అకుతోట శ్రీనివాసరెడ్డి,కోశాధికారి డా.సుధీర్,కౌన్సిలర్ ప్రశాంత్ రావు, డా.నాగరాజు,డా.శంకర్,డాకృష్ణ మూర్తి,విమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , వైద్యులు, నాయకులు, ఐఎంఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



సింగరేణి బకాయి బిజెపి లాడాయి

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 29

సింగరేణి కార్మికులకి అండగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావ్ ఆధ్వర్యంలో తేదీ, 30.09.2026 బుధవారం సీసీసీ ఇ రోడ్డు హెచ్.పి, పెట్రోల్ పుంపు వద్ద ఉదయం 10 గంటల నుండి ధర్నా కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా పాల్గొనవలసిందిగా బెల్లంపల్లి పట్టణ సమీపంలో ఉన్న శాంతిగనీ మైన్ వద్దకు మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమరాజుల శ్రీదేవి, మరియు జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ,స్థానిక నాయకులతొ కలిసి వెళ్లి కార్మికులను కలిసి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్,బెల్లంపల్లి మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ గజ్జెల్లి రాజ్ కుమార్, మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ అడ్వకేట్ నల్లుల సంగీత, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగంధర్, బి ఎం ఎస్ నాయకులు శ్రీనివాస రాజు,నాయకులు నర్సయ్య,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు వివేకానంద కళాశాల విద్యార్థిని ఎంపిక

- శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం..

రాష్ట్ర స్థాయి పోటీలకు బి. సాయి తన్మయి అర్హత

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 29



అక్టోబర్ 2వ తేదీన నిర్వహించనున్న గాంధీ జయంతి కార్యక్రమాలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు కరీంనగర్‌లోని వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థిని బి. సాయి తన్మయి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ తెలిపారు.

యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల విద్యార్థులకు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బి. సాయి తన్మయి పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ ప్రతిభ ఆధారంగా ఆమె రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న వ్యాసరచన పోటీలకు అర్హత సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో రచనా నైపుణ్యాన్ని, సామాజిక అంశాలపై అవగాహనను, ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటాలని ఆకాంక్ష

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు, విద్యార్థినికి గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలో కూడా సాయి తన్మయి తన ప్రతిభను ప్రదర్శించి మంచి ఫలితాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం విద్యా విషయాల్లోనే కాకుండా వ్యాసరచన, వక్తృత్వం, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు సృజనాత్మక ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని తెలిపారు.

సాయి తన్మయికి అభినందనలు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా బి. సాయి తన్మయిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్‌తో పాటు ఏసీఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, భైరం మహేష్, నాంపల్లి శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థిని సాధించిన ప్రథమ స్థానం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అధ్యాపకులు పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుతో పాటు వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభను వెలికితీయడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యతో పాటు ప్రతిభకు ప్రోత్సాహం

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అందిస్తున్న ప్రోత్సాహం కీలకంగా ఉంటుందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సాయి తన్మయి ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. అక్టోబర్ 2న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో సాయి తన్మయి ఉత్సాహంతో పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అధ్యాపకులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి) సెప్టెంబర్ 29



మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు సన్నాహాలు, రైతుల సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి మరియు సన్నాహాలను సమీక్షించడానికి జిల్లా అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు (ూూం), వ్యవసాయ విస్తరణ అధికారులు (ూఏఓ) మరియు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, స్థల సేకరణ, రవాణా ఆలస్యం కాకుండా నివారించేందుకు జిల్లాల్లో ప్రత్యామ్నాయ గోదాములు అదనపు నిల్వ స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ షీట్లు, సుత్తిలి, మాయిశ్చర్ మీటర్లు (తడి కొలిచే పరికరాలు) మరియు ఆటోమేటిక్ క్లీనింగ్ మిషన్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు తగినన్ని వాహనాలను సిద్ధం చేయాలని రవాణా కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. అన్-లోడింగ్ వద్ద ఎలాంటి ట్రాఫిక్ నిరీక్షణ, కూలీల కొరత వంటి ఇబ్బందులు లేకుండా గోదాముల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని ధాన్యం ఆరబోసుకోవడానికి అదనపు స్థలం కోసం కేంద్రాల సమీపంలో ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఖాళీ స్థలాలను పరిశీలించాలన్నారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించడానికి వాతావరణ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ ధాన్యం తడవకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తితే శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు మరియు ఇన్‌చార్జులు రైతులతో ఓపికతో, సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వ్యవసాయ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను అడుగగా, వారు తెలిపిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని, అదేవిధంగా అవసరమైన మేరకు వ్యవసాయ మిషనరీని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా సీఎంపీఎఫ్‌పై అవగాహన కార్యక్రమం

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలుల

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) సెప్టెంబర్ 29

సింగరేణి ఏరియాలో విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ (జశీుశ్రీ వీఱఅవం్రతీశీజఱఎవత్ ఖీబఱఎ) సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కోయగూడెం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాధవరావు మరియు సీఎంపీఎఫ్ కొత్తగూడెం రీజనల్ ఆఫీసర్ శ్రీమతి కనకమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారి బృందంలోని సీఎంపీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి సులోచన శ్రీనివాస్ సెక్షన్ ఆఫీసర్ బి.ఎల్. వెంకటేశ్వర్లు ఎశీషె వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి కనకమ్మ మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు సీఎంపీఎఫ్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే ఆలస్యం చేయకుండా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కార్మికులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలను 35 రోజుల్లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. సీఎంపీఎఫ్ ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి సక్రమంగా అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కోయగూడెం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాధవరావు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సీఎంపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలు, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించిన సీఎంపీఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీఎంపీఎఫ్ చందాలు, కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు, పెండింగ్ సమస్యలు, దరఖాస్తు విధానం, సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన ప్రక్రియ తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్మికుల నుంచి సీఎంపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం ఓసీ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వరి విత్తనోత్పత్తి సాంకేతికతలపై శిక్షణా కార్యక్రమం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) సెప్టెంబర్ 29



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బేతంపూడి పిఎసిఎస్ లో పిజెటిఏయు- ఎన్ఏబిఏఆర్డి - పిఎసిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికే), భద్రాద్రి కొత్తగూడెం వారువరి విత్తనోత్పత్తిలో సాంకేతికతలు అనే అంశంపై మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డి సి సి బి డైరెక్టర్, బేతంపూడి లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.డా. వై. ప్రశాంత్, శాస్త్రవేత్త (ప్లాంట్ బ్రీడింగ్) ఉ జోనల్ సీడ్ ప్రొడక్షన్ ఆఫీసర్, సిటిజెడ్ , వరంగల్ మాట్లాడుతూ వివిధ రకాల విత్తన తరగతులు, విత్తనోత్పత్తికి అవసరమైన వేరుచేసే దూరాలు (ఐసొలేషన్ డిస్టెన్స్), రోగింగ్ పద్ధతులు, అలాగే వరి విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలను రైతులకు వివరించారు. లాల్‌చంద్, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ) మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం అధిక దిగుబడులు సాధించడానికి ప్రాథమికమైన వ్యవసాయ ఇన్‌పుట్ అని తెలిపారు. సాగుకు విత్తనాలను ఎంపిక చేసుకునే సమయంలో, కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.డా. టి. భరత్, సీనియర్ సైంటిస్ట్ ఉ హెడ్, కేవీకే భద్రాద్రి కొత్తగూడెం మాట్లాడుతూ పిజెటిఏయు --ఎన్ఏబిఏఆర్డి -- పిఎసిఎస్ ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన వివిధ విత్తనోత్పత్తి కార్యక్రమాలను వివరించారు. రైతుల స్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనం అందుబాటులోకి రావడంతో పాటు విత్తనోత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కోయగూడెం గ్రామంలో ప్రత్తి పంట పరిశీలనలో పచ్చ దోమ ఉధృతి అలాగే పూత నల్లగా అయి రాలిపోవడం గమనించడం జరిగినది. నల్ల తామర పురుగు ద్వారా టొబాకో వైరస్ ఆట్టి చెంది పూత లేత కాయలు నల్లగా అయి రాలడం జరుగుతుంది. దీని నివారణకు పిప్రోనిల్, ధయోమేథాకసం, స్పినోసాడు మందును పిచికారి చేయడం వలన కాయలు రాలకుండా ఉంటాయని రైతులకు సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, వ్యవసాయ అధికారి (ఏఓ), ప్రేమ్‌చారి సీఈఓ తో పాటు 35 మంది రైతులు పాల్గొన్నారు

హుజూరాబాద్‌లో దారుణ హత్య..

- ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం
- 32 ఏళ్ల యువకుడి హత్య.. బంధువుపైనే అనుమానం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, హుజూరాబాద్) సెప్టెంబర్ 29

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పరిధిలో ఆదివారం రాత్రి దారుణ హత్య ఘటన కలకలం రేపింది. పెద్ద పాపయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలో వడిగే రాకేష్ (32) అనే యువకుడు హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడి మృతదేహం కాలువలో లభ్యమైనట్లు సమాచారం.

బంధువే హత్య చేసినట్లు అనుమానం

పోలీసులు, స్థానికుల సమాచారం ప్రకారం.. కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామానికి చెందిన రాకేష్ ఇటీవల గ్రామంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాల కారణంగా హనుమకొండలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అతడిని బంధువు అంబరగొండ ప్రశాంత్ హుజూరాబాద్‌కు తీసుకువచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రశాంత్ ముందస్తు ప్రణాళికలో భాగంగానే రాకేష్‌ను హుజూరాబాద్‌కు తీసుకువచ్చి, ముందుగా ఓ ధాబాకు తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ ఇద్దరూ మద్యం సేవించిన అనంతరం పెద్ద పాపయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపానికి తీసుకెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

కత్తితో దాడి.. కాలువలో మృతదేహం

కాలువ సమీపంలో రాకేష్‌పై కత్తితో దాడి చేసిన అనంతరం అతడి మృతదేహాన్ని కాలువలో పడేసినట్లు



పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గుర్తించిన అనంతరం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, హత్యకు దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు.

వివాహేతర సంబంధమే కారణమా?

రాకేష్‌కు ప్రశాంత్ భార్యతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతోనే ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి గతంలోనూ గ్రామస్థాయిలో వివాదాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే హత్యకు అసలు కారణం ఇదేనా? లేక మరేదైనా వ్యక్తిగత వివాదం ఉందా? అనే అంశాలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి వాంగ్మూలం, సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ఆధారంగా కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.

ప్రశాంత్ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ప్రచారం

హత్య అనంతరం నిందితుడిగా అనుమానిస్తున్న ప్రశాంత్ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఈ హత్యలో ప్రశాంత్ ఒక్కడే పాల్గొన్నాడా? మరెవరైనా సహకరించారా? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు ముందు రాకేష్ ఎవరితో ఉన్నాడు, అతడిని హుజూరాబాద్‌కు ఎలా తీసుకువచ్చారు, హత్య జరిగిన ప్రదేశంలో మరెవరైనా ఉన్నారా వంటి అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

దర్యాప్తు ముమ్మరం

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, నివేదిక ఆధారంగా మరిన్ని వివరాలను నిర్ధారించనున్నట్లు సమాచారం. ఈ ఘటనతో పెద్ద పాపయ్యపల్లి, హుజూరాబాద్ పరిసర ప్రాంతాల్లో కలకలం నెలకొంది. వ్యక్తిగత వివాదాలు హత్యకు దారితీసే పరిస్థితులకు చేరకుండా కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

గమనిక: పై వార్తలో హత్యకు సంబంధించిన కారణం, నిందితుడి పాత్ర, పోలీసులకు లొంగిపోయినట్లు వచ్చిన సమాచారం దర్యాప్తు ఆధారంగా నిర్ధారించాల్సిన అంశాలు. కోర్టు తుది తీర్పు వెలువడే వరకు ఆరోపణలు నిరూపితమైనవిగా పరిగణించరాదు.

అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజాతీర్పు, ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 29



అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 9వ పోషణ మాసంలో భాగంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ఎల్లారెడిపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 10 నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. జిల్లాలో మొత్తం586 కేంద్రాలు ఉన్నాయని, పిల్లలు, గర్భిణులు, బాలింతలు కలిపి 40 వేల మంది సేవలు పొందుతున్నారని తెలిపారు ఇంట్లో, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు నమోదు చేయడంతో వారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతంతో పాటు ఇతర పోషక ప్రాంతాలు అందిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్ధులు చెపుతారని వివరించారు. సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు.

తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

దేశంలో దాదాపు 54 శాతం మంది మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారని, రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ ఎన్ సీ పరీక్షలకు వచ్చే గర్భిణులకు భోజనం ఇవ్వాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలి

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అష్జల్ బేగం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్బ్రెడ్, తహసీల్దార్ రజనీ, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



సిఎం సభకు భద్రత ఏర్పాట్లు పూర్తి

- 1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు.
- బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ మహేష్ బి .గితే.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పుసీరిసిల్ల) సెప్టెంబర్ 29

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నుండు సమావేశమైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, తదితర భద్రత అంశాలపై పలు సూచనలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా బందోబస్తు 12 సెక్టార్లుగా విభజించి సుమారు 1600 (అదనపు ఎస్పీ లు 02, డిఎస్పీ లు 15 , సిఐ/ఆర్ఐ 50 ఎస్ఐ/ఆర్ఎస్ఐ లు 148 , ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 328 , కానిస్టేబుల్ లు 482 , మహిళ సిబ్బంది 121 , హోమ్ గార్డ్స్ 196 , బెటాలియన్ సిబ్బంది 60 , డిస్టిక్ గార్డ్స్ 190 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు,సిబ్బందికి కేటాయించిన డ్యూటీ పాయింట్స్ లలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని , ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో, ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, రవికుమార్, మహ్మద్ సర్వర్ వివిధ జిల్లాలనుండి వచ్చిన డిఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



భక్తి శ్రద్ధలతో దుర్గ నవరాత్రులు నిర్వహించుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..
- కలెక్టర్ చేతుల మీదుగా దుర్గామాత నవరాత్రి కరపత్రం ఆవిష్కరణ

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 29.

జయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్న 15వ పంచదశ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రజల్లో భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవా సమితి నిర్వహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్ పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా కాంపల్లి సతీష్


(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 29



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాంపెల్లి సతీష్ ను టిపిసిసి ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించారు ఈ మేరకు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల నర్సింగ్ కు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల నర్సింగ్ కు మరియు బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కు కాంపల్లి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే వినోద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు సతీష్ నియామకంపై బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సతీష్ మును ముందు మరెన్నో పదవులు చేపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

కుమారస్వామి ప్రజా తీర్పు
జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 29



అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం నుండి లభించే సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎర్రకాటం మంగవ్వ నర్సింహా రెడ్డి కి ప్రభుత్వం నుండి మంజూరు అయిన రెండు లక్షల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును పార్టీ కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా కడారీ తిరుపతి మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అట్టి ఆరోగ్య శ్రీ పథకం కింద లబ్ధి పొందే విలువను పది లక్షల వరకు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదని అర్హులైన పేదలు మెరుగైన చికిత్స చేయించుకున్నవారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందిస్తుందని సీఎం సహాయనిధి అనేది పేదలకు వరం అని అన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్, చెట్ల కిషన్,బాలుసాని శ్రీనివాస్ గౌడ్,నాయకులు సంధి మల్లారెడ్డి,రవి నాయక్,సుంకరి రవి,పూసల తిరుపతి,నీరటి రాజ్ కుమార్ ఉన్నారు.



కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) సెప్టెంబర్ 29

మండలంలోని ఆర్సీ పేట గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన సుక్కమ్మ కుటుంబాన్నిఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ?10,000/- ఆర్థిక సహాయం అందించారు.బోడు గ్రామానికి చెందిన సంపత్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ?5,000/- ఆర్థిక సహాయం అందించారు.ఆర్సీ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైన్‌ను కోరం సురేందర్ పరిశీలించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధురెడ్డి, సర్దార్, కుమార్ పాల్గొన్నారు.



సింగరేణి ఉద్యోగుల కు క్వార్టర్స్ కౌన్సిలింగ్

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) సెప్టెంబర్ 29

ఇల్లందు ఏరియా జియం వి .కృష్ణయ్య ఆదేశానుసారం యస్ ఓ టు జి యం కార్యాలయం నందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు బి – టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించబడినది. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడమైనది. ఈ సందర్భముగా ఎస్ ఓ టు జీఎం జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్మెంట్ కమిటీ వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబందనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం. ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్, క్లార్క్ జి. వీరన్న, సెక్యూరిటీ గార్డ్ తిరుపతి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు అని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



సయ్యద్ షావార్ కు ప్రశంసా పత్రం...

- విధుల నిర్వహణలో ప్రతిభకు జిల్లా కోర్టు అధికారులు అభినందన.

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 29.

జగిత్యాల జిల్లా కోర్టులో విధులను అత్యంత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహించిన సయ్యద్ షావార్‌కు అప్రిషియేషన్ సర్టిఫికెట్ (ప్రశంసా పత్రం) అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్, అదనపు జడ్జిలు సునీత, రవీంద్రరెడ్డి, సీనియర్ సబ్‌జడ్జి నాగేశ్వరరావు, డీఎల్ఎస్ఏ సెక్రటరీ సరిత, సీనియర్ సూపరింటెండెంట్ షాఫీ, శ్రీనివాస్ తదితరులు సయ్యద్ షావార్‌ను అభినందించారు. విధుల్లో ఇదే అంకితభావంతో భవిష్యత్తులోనూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. తనకు ప్రశంసా పత్రం అందజేసిన న్యాయమూర్తులు, జిల్లా కోర్టు అధికారులకు సయ్యద్ షావార్ కృతజ్ఞతలు తెలియజేశాడు.



పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు సెప్టెంబర్ 29 (ప్రజా తీర్పు ప్రతినిధి)

ములుగు జిల్లా కలెక్టరేట్ లో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా లో నమోదుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జిల్లాలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా లో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశమై .పట్టా భద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోనేందుకు ఓటరు నమోదు చేసుకోవాలని ఈ సమావేశం సందర్భంగా ప్రజప్రతినిధులతో తెలిపారు.



పేద విద్యార్థులకు అండగా గ్రామపంచాయతీ

మల్లంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాతీర్పు ప్రతినిధి న్యూస్):

మల్లంపల్లి ఆరో వార్డులో పేద విద్యార్థులకు ఉచితంగా నిర్వహిస్తున్న ట్యూషన్‌కు గ్రామపంచాయతీ అండగా నిలిచింది. ఆరో వార్డు సభ్యులందరూ మంగళవారం మల్లంపల్లి సర్పంచ్‌ను కలిసి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు.ఇటీవల తలెత్తిన సమస్యపై సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం వెంటనే స్పందించి పేద విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ట్యూషన్ నిర్వహణకు అవసరమైతే లైట్లు, ఫ్యాన్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ తెలిపారు.వినతిపత్రాన్ని స్వీకరించి సమస్య పరిష్కారానికి స్పందించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఆరో వార్డు ప్రజలు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు గ్రామపంచాయతీ సహకారం అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

కొడుకు చేతిలో తండ్రి హత్య...

- సూదనపల్లి గ్రామంలో విషాదం ...
- విషాద ఛాయలో సూధనపల్లి గ్రామం...

కురవి సెప్టెంబర్ 29(ప్రజా తీర్పు విలేఖరి)



కుటుంబ కలాహాలా కారణంగా ఒక కుటుంబం వీధిన పడే పరిస్థితి కి కారణం అయ్యింది.వివరాలలోకి వెళ్లితే కురవి మండలం సూధనపల్లి గ్రామానికి చెందిన లకుమల్ల వెంకన్న తన భార్యను రోజు తాగి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుండగా అట్టి విషయాన్ని తల్లి లకుమల్ల వెంకటమ్మ తన కొడుకు అయినటువంటి లకుమల్ల సునీల్ కు చెప్పగా తల్లి లేని సమయంలో కొడుకు ఇంటికి వచ్చి అమ్మను ఎందుకు ఇబ్బంది పెడుతున్నావని క్రరతో మరియు ట్యూబ్ లైట్ ఐరన్ ప్రేమ్ తో ఇష్ట మొచ్చినట్లు కొట్టి,భయంతో పారిపోగా అట్టి గాయాలకు తండ్రి మృతి చెందగా.తల్లి లకుమల్ల వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మరిపెడ సిఐ పవన్ కుమార్ నేతృత్వంలో సిరోలు ఎస్సై జి.సంతోష్ కేసు ను దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

రేవంత్ రెడ్డి సభకు భారీ సంఖ్యలో తరలి రావాలి

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్

కరీంనగర్ సెప్టెంబర్ 29)



బుధవారం సిరిసిల్ల జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కోహెడ మండల శాఖ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పటేల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని పెంచి మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రైతులకు బోనస్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు సుధాకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర నిర్వహించి, అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.నేతన్నల సమస్యల పరిష్కారం, పాత బకాయిల చెల్లింపుతో పాటు చేనేత, పవర్‌లూమ్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను ముఖ్యమంత్రి తన పర్యటన ద్వారా కల్పించనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంచేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇట్టి బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రవాణా సౌకర్యం నిమిత్తం ప్రతి ఎంపిటిసి పరిధికి ఒక బస్సును ఏర్పాటు చేసినట్టు శెట్టి సుధాకర్ తెలిపారు.

ఘనంగా పునిత మైఖేల్ పండుగ

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు సెప్టెంబర్29

టేకులపల్లి:మంగళవారం టేకులపల్లి మండలం సులానగర్ ఆర్ సి ఎం చర్చి లో చర్చ పండుగ, పునీత మైకేల్ పండుగ వేడుకలు ఫాదర్ అర్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సులానగర్, కోయగూడెం, మాలపల్లి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, టేకులపల్లి గ్రామాల నుండి ఆర్ సి ఎం సంస్థ క్రైస్తవ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అర్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దివ్య పూజ అర్పించిన ఖమ్మం పీఠాధిపతులు బిషప్ సాగిలి ప్రకాష్, 16 మంది గురువులు పాల్గొన్నారు సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్లు, పలువురు సిస్టర్స్, అశేషభక్తులు, గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు శఠగోపం పెట్టిన కేసీఆర్

- రేవంత్ సభతో కెటిఆర్ పతనం
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట)

సెప్టెంబర్ 29



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా రూ.100 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన మాజీ సీఎం కేసీఆర్, ఆ తర్వాత ఆలయాల అభివృద్ధిని పట్టించుకోకుండా రాజన్నకే శఠగోపం పెట్టారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోకాంగ్రెస్ నేతమాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ....సీఎం రేవంత్‌రెడ్డి వందల కోట్ల రూపాయలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలిపారు. జగద్గురు ఆదిశంకరాచార్యుల పీఠం ఆగమశాస్త్ర, హిందూ ధర్మం ప్రకారం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా బాసరలో సరస్వతీ అమ్మవారి ఆలయం, ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కాళేశ్వరంలో ముక్తేశ్వరస్వామి ఆలయం, భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భారంగా ఉన్నప్పటికీ గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి రూ.1,000 కోట్ల నిధులు విడుదల చేశారని చెప్పారు. వరాలు ఇచ్చే దేవుడికి చెడ్డగోపం పెట్టిన కేసీఆర్ కు రానున్న రోజుల్లో

తగిన గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు.

అసైన్డ్ భూములను పేదలకు పంచుతాం.....

సిరిసిల్ల నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను వెలికితీసి నిరుపేదలకు పంచుతామని మంత్రి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ హాస్టళ్లు, గిరిజన సంక్షేమ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతోందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు సౌకర్యాలు కల్పించడంతో పాటు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ తన దృష్టికి తీసుకొచ్చిన అనేక సమస్యలను పరిష్కరించినట్లు మంత్రి గుర్తుచేశారు.

కాంగ్రెస్ సభకు తరలిరావాలి.....

కేటీఆర్, కేసీఆర్, హరీశ్‌రావులు 'మేమే రాజులు.. మేమే మంత్రులు.. మాకు ఎవరూ ఎదురు లేరు' అన్న ధోరణితో వ్యవహరించారని మంత్రి ఆరోపించారు. మూడు సార్లు తామే అధికారంలోకి వస్తామనే అహంకారంతో ప్రతిపక్షాలు లేకుండా కుట్రలు చేశారని విమర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేవని భావించినప్పటికీ, ప్రజలు తమ వద్దకు వచ్చి అనేక సమస్యలను వివరించారని తెలిపారు. వాటి పరిష్కారానికి, సిరిసిల్ల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 30న సిరిసిల్ల పట్టణంలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుడిది రాజేందర్, మాజీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, సర్పంచులు బాపురెడ్డి, దేవేందర్, కాంగ్రెస్ నాయకులు గౌస్,చేపూరి రాజేశం గుప్తా, బండారి బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నంది కిషన్, అంతేర్పుల గోపాల్, గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సాహెబ్, రాములు, సురేందర్, బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో గంజాయి దందాపై ఎక్సైజ్ దాడి - 285 గ్రాములు స్వాధీనం

- మహారాష్ట్ర నుంచి తెచ్చిన 95 ప్యాకెట్లు...

ఇద్దరు నిందితులు అదుపులో..

మేడిపల్లి, సెప్టెంబర్ 29. (ప్రజాతీర్పు)



మేడిపల్లి /ఘట్కేసర్: మల్కాజ్గిరి ఎన్ఫోర్స్మెంట్ టీమ్ ఘట్‌కేసర్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై దాడి నిర్వహించి 285 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుంది. సాయి టీచర్స్ కాలనీ, నారపల్లి ప్రాంతంలో ట్రైన్ ఏఈఎస్ ముస్తఫా సిద్దిక్ నేతృత్వంలో సిబ్బంది షంషేర్ అలీ ఖాన్, మహమ్మద్ ఇర్ఫాన్ వద్ద నుంచి 95 గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు.ఈ గంజాయి మహారాష్ట్రలోని పర్బని నుంచి తెచ్చినట్లు విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసిన ప్యాకెట్లను తూకం వేయగా మొత్తం 285 గ్రాములుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి ప్యాకెట్‌ను మూడు గ్రాముల చొప్పున తయారు చేసి, ఒక్కొక్కటి రూ.300కు విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసిన గంజాయి ప్యాకెట్లను ఘట్‌కేసర్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

హుస్నాబాద్ లో గొలుసు పోగొట్టుకున్న బాధితులు

చాకచక్యంగా వ్యవహరించి బాధితులకు అప్పగించిన పోలీసులు

హుస్నాబాద్ సెప్టెంబర్ 29 రవీందర్ ప్రజా తీర్పు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బూట్ల కవిత రెండున్నర తులాల నల్లపూసల గొలుసును పోగొట్టుకోగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 14 గంటల్లోనే గుర్తించి బాధితురాలికి అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు చేపట్టి గొలుసును స్వాధీనం చేసుకుని బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ సంజీవ్ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు వేగంగా స్పందించి గొలుసును తిరిగి అందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చేరు సెప్టెంబరు 29 (ప్రజాతీర్పు ప్రతినిధి)

మదీనగూడ నుంచి రుద్రారం మీదుగా సంగారెడ్డి వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి పటాన్ చేరు పట్టణ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చేరు పట్టణం ప్రత్యేకత, చారిత్రక ప్రాధాన్యత, అభివృద్ధి ప్రతిష్టను ప్రతిబింబించేలా అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ స్వాగత తోరణాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. పట్టణంలోకి ప్రవేశించే వారికి ఆకర్షణీయంగా ఉండేలా స్వాగత తోరణం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు అదేవిధంగా స్వాగత తోరణం సమీపంలో యూటర్న్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. బస్టాండ్ ఎదురుగా ప్రయాణికుల రాకపోకలకు, స్థానిక వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు

పనుల్లో జాప్యంపై అసంతృప్తి

జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన వేగంతో కొనసాగకపోవడంపై ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు.రహదారి విస్తరణతో పటాన్ చేరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు, వ్యాపారులకు కనీస ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ఈఈ శ్రీనివాస్, డిఈ సందీప్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, కుమార్ గౌడ్, శివారెడ్డి, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల విజేతలను సత్కరించిన గీతం

- ఇదే స్ఫూర్తిని ముమ్ముందూ కొనసాగించాలని విద్యార్థులకు గీతం నాయకత్వం సూచన

పటాన్ చేరు సెప్టెంబరు 29 ప్రజాతీర్పు ప్రతినిధి



క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలుగా నిలిచిన విద్యార్థులను మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులో సత్కరించారు. ఇదే స్ఫూర్తిని ముమ్ముందూ కొనసాగించి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తేవాలని వారిని ప్రోత్సహించారు. గీతం విశాఖపట్నం ప్రాంగణంలో సెప్టెంబర్ 26-27 తేదీలలో నిర్వహించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి మెమోరియల్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం హైదరాబాదులో విద్యార్థులు సత్తా చాటారు. విజేతలందరినీ గీతం నాయకత్వం సత్కరించి, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది

గీతం క్యాంపస్ లైఫ్, క్రీడా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు ప్రాంగణాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 555 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, అలాగే శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యం, స్కిట్లు, సంగీతం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పోటీపడ్డారు. ఆయా పోటీలలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా, వివిధ జాతీయ స్థాయి పోటీలలో గీతం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి అత్యుత్తమ విద్యార్థులు, జట్లను ఎంపిక చేశారు అథ్లెటిక్స్ లో గీతం హైదరాబాదు విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. పురుషుల జట్టు 200మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలే, షాట్ పుట్ లో స్వర్ణ పతకాలతో పాటు, 100మీ స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రోలలో కాంస్య పతకాలతో సహా మొత్తం ఏడు పతకాలను కైవసం చేసుకుంది. మహిళల జట్టు 100మీ, 200మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలేలలో స్వర్ణ పతకాలతో పాటు స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రో ఈవెంట్లలో రజత, కాంస్య పతకాలతో సహా పది పతకాలను గెలుచుకుంది. టీమ్ ఈవెంట్లలో (బృందంగా పాల్గొనే పోటీలలో), గీతం పురుషుల, మహిళల జట్లు టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మిక్స్ డ్ డబుల్స్ పికిల్ బాల్ లలో రజత పతకాలను సాధించాయి

సాంస్కృతిక కార్యక్రమాలలో, గీతం హైదరాబాదు బృందాలు బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కల్చరల్ ఛాంపియన్ షిప్ లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. వారు తమ అద్భుతమైన ప్రతిభను, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, స్కిట్ల పోటీలలో రెండవ స్థానాన్ని కూడా సాధించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు విజేతలైన విద్యార్థులను, జట్లను పతకాలు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి, వారి విజయాలకు అభినందించారు. రాబోయే పోటీలలో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలంటూ వారిని ప్రోత్సహించారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రత్యేక చర్యలు
- నీటి తలెత్తకుండా నూతన బోర్లు
- వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక
- పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు సెప్టెంబరు 29 ప్రజాతీర్పు ప్రతినిధి



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్పూర్ సర్కిల్, పటాన్ చేరు సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ నినో ప్రభావంతో తాగినీటి సమస్యలు తలెత్తకుండా.. అవసరమైన చోట్ల నూతన బోర్స్ వేయాలని ఆదేశించారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పారిశుద్ధ్య విభాగానికి స్వీపింగ్ మెషీన్లు, టిప్పర్లు కొనుగోలు చేయడం జరిగిందని.త్వరలోనే అందజేయడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒకసారి ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని.. తాను సైతం పాల్గొంటానని తెలిపారు. ప్రజల నుండి వీధి దీపాల అంశంపై ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని ఎమ్మెల్యే జీఎంఆర్ అధికారులకు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే సరిపడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, పటాన్ చేరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈలు కృష్ణవేణి, వెంకటరమణ, చరణ్ సింగ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



హృదయ ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 29

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఎన్ఎస్ఎస్, భాగ్య సెల్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హృదయ ఆరోగ్యం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం జిల్లా డీ ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్ పాల్గొని విద్యార్థులకు గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వంటి అంశాలను వివరించారు. గుండె సంబంధిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. జాన్ మిల్టన్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇవి గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు . డి ఎం హెచ్ ఓ డాక్టర్ సైదులు, భద్రాచలం లెప్రసీ డాక్టర్ మోహన్, అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, . ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు డాక్టర్ ఎం. కిరణ్ కుమార్, సుధాకర్ రావు, భాగ్య సెల్ కన్వీనర్ డాక్టర్ నాగ సమీరా, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా షెడ్యూల్డు కులముల కార్య నిర్వాహక సంచాలకులుగా పి. విజయ లక్ష్మి

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూక్య సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి)

కొత్తగూడెం సెప్టెంబర్ 29

జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్.. భద్రాద్రి కొత్తగూడెం – శ్రీమతి పి. విజయ లక్ష్మి, కార్య నిర్వాహక సంచాలకులు (×/సీ) గా బాధ్యతలలో చేరిన సమాచారం సమర్పించుట జిల్లా కలెక్టర్ /చైర్మన్, జిల్లా షెడ్యూల్డు కులముల సహకార అభివృద్ధి సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం వారి ఉత్తర్వులు అనుసరించి శ్రీమతి పి. విజయ లక్ష్మి, జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు కార్య నిర్వాహక సంచాలకులు గా నియామకమై శ్రీయుత జిల్లా కలెక్టర్ / చైర్మన్ సమక్షములో విధులలో చేరి నేటి వరకు విధులలో ఉన్న ఆర్. ఉపేందర్ రావు నుండి బాధ్యతలు చేపట్టారు.



రక్తంతో సీఎంకు లేఖ రాసిన కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్

ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 29)

దళితుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, బీజేపీ దళిత మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అందాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తన స్వంత రక్తంతో సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి పంపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రావాల్సిన సబ్సిడీ రుణాలు, అభివృద్ధి నిధులు ఆగిపోవడం వల్ల దళిత యువకులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని వేణుప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు..ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన అనేక హామీలను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, దళితుల హక్కులను కాలరాసేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తోందని విమర్శించారు.దళితుల అభ్యున్నతి కోసం కేటాయించాల్సిన నిధుల పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని సోమిడి వేణుప్రసాద్. తీవ్రంగాతప్పు పట్టారు. వెంటనే నిధులను విడుదల చేయాలని, లేని పక్షంలో దళితులను ఐక్యం చేసి ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మి నారాయణ, నాయకులు ఎడ్ల సురేష్, మెంగని రాజయ్య, గాలి సురేష్, కంపల్లి సుమన్, కుడిది నాగేందర్, సునీల్, నవీన్,పవన్ కళ్యాణ్ బండిపల్లి సంజీవ్, సతీష్, రాజు శేషిధర్, సాయిరాం, భానుచందర్, సంగం వేణు పెదపల్లి సాయి పాల్గొన్నారు

రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయండి

కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాతీర్పు



రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయండి అని పోస్టర్ ను మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోస్టర్ విధానంతో మాలలకు ఉద్యోగ ఇతర రిజర్వేషన్ల విషయంలో చాలా అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రోస్టర్ సవరణ చేసి మాలలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రోస్టర్ సవరణ సాధనకై ఈనెల 4న హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రోస్టర్ సవరణ సాధన రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ భక్తుల రమేష్, తేజ మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ పండుగ భాను, మాల స్టూడెంట్ జేఏసీ కన్వీనర్ బత్తుల దిలీప్, మాల స్టూడెంట్ జేఏసీ ఓయూ చైర్మన్ దాసరి రవి , నాయకులు ఉయ్యాల శోభన్, బద్ది మురళి, సామల వేణుగోపాల్, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల, బోడు, కొమరారం పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

- సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలనుసకాలంలో నమోదు చేయాలి
- సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

భద్రాది కొత్తగూడెం, టేకులపల్లి ప్రజాతీర్పు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం గుండాల, బోడు, కొమరారం పోలీస్ స్టేషన్లను సందర్శించి తనిఖీ చేశారు. గుండాల పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించి, పోలీస్ స్టేషన్లలో రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.గుండాల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన సందర్భంగా కాంపౌండ్ వాల్, గార్డ్ పోస్ట్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్టేషన్ ప్రాపర్టీ భద్రతకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, ఇతర వివరాలను సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని, పోలీసింగ్ వెబ్ అప్లికేషన్లపై ప్రతి పోలీస్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో బాధ్యతగా వ్యవహరించి, వారికి న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీఐలు తిరుపతి, సత్యనారాయణ, ఎస్ఐలు, శ్రవణ్ కుమార్, రాజమౌళి, నాగుల్ మీరా, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదవి గౌరవం కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత

- సామాజిక న్యాయం కోసం నిబద్ధతతో పనిచేస్తా
- మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా దుర్గం మహేందర్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు రిపోర్టర్ తాండూర్ మండలం) సెప్టెంబర్ 29



తాండూర్ : మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా తనను నియమించిన పార్టీ నాయకత్వానికి దుర్గం మహేందర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనను ప్రోత్సహించిన తాండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన డాక్టర్ శంకర్, సల్వాజి మహేందర్‌రావు, గట్టు మురళీధర్‌రావు, మండల ఉపాధ్యక్షులు మోమినాలి, సాలిగామ బానయ్య, మాస వెంకటస్వామి, శంకర్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనకు గౌరవం మాత్రమే కాదని, గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని దుర్గం మహేందర్ పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, వారి హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

సింగరేణి బకాయిలు చెల్లించాలి.. ధర్నాను విజయవంతం చేయాలి

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు పిలుపు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు--రిపోర్టర్, తాండూర్ మండలం)



తాండూర్: సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సింగరేణి ధర్నాను విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. రేపు శ్రీరాంపూర్ సీసీ కార్నర్ పెట్రోల్ బంక్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రయోజనాలు, కార్మికుల హక్కుల కోసం నిర్వహిస్తున్న ఈ ఆందోళనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు.



జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం మంత్రికి వినతిపత్రం

ఎల్లారెడ్డిపేట ప్రజా తీర్పు సెప్టెంబర్ 29 :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టులుగా సేవలందిస్తున్న తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మండల జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ తమ వృత్తిని కొనసాగిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సొంత నివాస స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు మంత్రికి వివరించారు. నాలుగు దశాబ్దాలుగా జర్నలిజాన్ని నమ్ముకుని ప్రజలకు సేవ చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించి, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన వివిధ పత్రికలజర్నలిస్టులు పాల్గొన్నారు.

శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ - 2026 కు విశేష స్పందన

శేరిలింగంపల్లి, సెప్టెంబరు 29 ప్రజా తీర్పు



శిల్పారామం మాదాపూర్ లో ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజ్ ఇండెక్స్ (ఐ ఈ సీ) నిర్వహిస్తున్న లిగుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026 సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. షార్ట్స్ లో భాగంగా ఈరోజు సత్యభామ ఆర్ట్స్ అకాడమీకి చెందిన శ్రీమతి స్పందన రాణి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా కళాకారులు పుష్పాంజలి, గంధము పూయరుగా, మూషిక వాహన, అన్నమాచార్య కీర్తన, భక్త రామదాసు కీర్తన, నారాయణ తీర్థుల తరంగం, శ్రీనివాస కళ్యాణం అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారులూ సిరి వర్షిణి, యశస్వి, సహస్ర, మహతి, రిషిక, భవిత, లాశ్రీత, ఆశ్రిత, కవిత, సంధ్య, జ్వాలాముఖి తదితరులు తమ నృత్య ప్రదర్శనతో మెప్పించారు.



నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

నర్సంపేట సెప్టెంబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలోని నాగూర్లపల్లి గ్రామంలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. నాగూర్లపల్లి ప్రాంతం చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలు, తండాలకు కేంద్రంగా ఉందని కౌన్సిలర్ తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలు బ్యాంకింగ్ అవసరాల కోసం నర్సంపేట పట్టణానికి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, మహిళలు, గిరిజనులు, కూలీలు తదితరులు బ్యాంకింగ్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు రుణాలు, పొదుపు, ఇతర ఆర్థిక సేవలు సులభతరం అవుతాయని కౌన్సిలర్ పేర్కొన్నారు. ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కి సిఫారసు చేసినట్లు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ తెలిపారు. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు.

అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలను మండల అధికారులు తనిఖీ చేయాలి

నర్సంపట సెప్టెంబర్ 29 ప్రజాతీర్పు ప్రతినిధి



చెన్నారావుపేట ప్రజావాణిలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందించారు. చెన్నారావుపేట మండల ప్రజావాణిలో ఈరోజు పత్రం ద్వారా చెన్నారావుపేట ఎంపీడీవో కి వినతి పత్రం అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర వినతి పత్రం అందించి చెన్నారావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను మరియు ప్రభుత్వ పాఠశాలలను మండల స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట మండల పరిధిలో అంగన్వాడి కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్నం భోజన సమయంలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు వారంలో కనీసం ఒక రోజైనా సంబంధిత మండల స్థాయి అధికారులు ఆయా కేంద్రాలు పాఠశాలలను సందర్శించి పరిస్థితులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు మండల తాసిల్దార్ మరియు ఎంపీడీవో మరియు ఎంఈఓ వైద్యాధికారులు అంగన్వాడి సూపర్వైజర్ తదితర అధికారులు తనిఖీలు నిర్వహించి మధ్యాహ్నం భోజనం పిల్లలకు అందుతున్న సేవలపై మరియు అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని వారు కోరారు.



నర్సంపేట స్టేడియం అభివృద్ధికి రెండున్నర కోట్లు. మంత్రిని కోరిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియం అభివృద్ధికి నిధులు కావాలని క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కోరగా.. స్టేడియం ఇన్ఫాస్ట్ స్ట్రక్చర్ డెవలప్మెంట్, జిమ్ ఇతర అభివృద్ధి పనులకు రెండున్నర కోట్లు మంజూరి చేయనున్నట్లు మంత్రి వాకటి శ్రీహరి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చెరున్ గంధం నరేందర్ డిసిసి వైస్ ప్రెసిడెంట్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బ్లాక్ ప్రెసిడెంట్ చింతల సాంబ రెడ్డి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మండల నాయకులు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



ఎస్జిఎఫ్ యు -19 వాలీబాల్ విజేత దౌల్తాబాద్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 29)

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో దౌల్తాబాద్ జట్టు విజేతగా నిలిచింది. సిద్ధిపేట ప్రభుత్వ కళాశాల ద్వితీయ స్థానంలో ఉంది. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో 24 జట్లు పాల్గొనగా దౌల్తాబాద్ జట్టు విజేతగా నిలిచింది. సిద్ధిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు సంస్కృతక కార్యక్రమాలకు సైతం ధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సమ్మయ్య కళాశాల అధ్యాపకులు కోతి యాదగిరి వడ్డేపల్లి రాజమౌళి రాజేశ్వర్ రెడ్డి కె అశోక్ వి నరేష్ ఎ సితారామయ్య వి వెంకట్ రెడ్డి యస్ శ్రీనివాస్ కె రజిత యం నిరజ యు శ్రీనివాస్ సుజాత, చిరంజీవి వివిధ కళాశాల పీడీ లు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజేపీ

- జిల్లావ్యాప్తంగా నిరసనలు, మండల కేంద్రాల్లో సీఎం దిష్టిబొమ్మల దహనం
- సీఎం వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 29)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలు. "పేదోళ్లకు శివుడు.. ఉన్నోళ్లకు రాముడు.. అందుకే బీజేపీ వాళ్లు పదే పదే 'జై శ్రీరామ్' అంటారు" అని చేసిన వ్యాఖ్యల పట్ల బిజెపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది . మండల కేంద్రాల్లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మతి భ్రమించిందని , అందుకే హిందూ దేవుళ్ళ గురించి , దేవుళ్ళ మధ్య విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేవుళ్ళలో పేద దేవుడు, ధనిక దేవుడు ఉండరనే విషయాన్ని అజ్ఞాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే ముస్లిం , ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని మాట్లాడడమే కాకుండా. తన పేరును రేవంత్ఉద్దీన్ గా ప్రకటించుకున్న రేవంత్ రెడ్డికి ముందుగా హిందూ దేవుళ్ళ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేవలం ముస్లింల ఓట్ల కోసం , మెప్పు కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ అవసరాల కోసం దేవుళ్ళ పేరిట రాజకీయం చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. శైవ , వైష్ణవ దేవుళ్ళ మధ్య అడ్డుగోడ పెట్టి , హిందూ సమాజాన్ని విభజించాలనే దురాలోచనతో ఈలాంటి వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. హిందూ దేవుళ్ళతో పెట్టుకున్న ఏ ఒక్కరూ రాజకీయంగా మనగడ సాధించలేదని , దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తున్న దైవ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. త్వరలో దైవమే ఆయనకు తగిన గుణపాఠం చెప్తుందన్నారు. . హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం వెంటనే తన మాటలను వెనక్కి తీసుకుని, హిందూ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మినారాయణ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి బిజేవైయం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్ బిజేపి జోన్ మరియు మండలాల అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి మాడిశెట్టి సంతోష్ కుంట తిరుపతి బండారి గాయత్రి కార్పోరేటర్లు బండారి వేణు మ్యాకల వెంకటేష్ భూపతి రవీందర్ చొప్పరి జయశ్రీ పెద్దపెల్లి శ్రీలేఖ-జితేందర్ మొండయ్య నాంపల్లి శ్రీనివాస్ నాయకులు వైద రామానుజం ఉప్పు రాంకిషన్ జగీశ్వర చారి కచ్చకాయల రాజు కడార్ల విమల్ వినీత్ సదానందం నాయక్ అజయ్ నక్క ప్రమోద్ కిరణ్ రెడ్డి ఎల్కపెల్లి రమేష్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 29)

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో ఆదర్శ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని మంగళవారం కరీంనగర్ ముకురంపురలోని ఆదర్శ హాస్పిటల్‌లో నిర్వహించారు. గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, గుండె సంబంధిత వ్యాధులను నివారించడం, అలాగే హృదయ సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి లయన్ మోర బద్రేశం డిస్ట్రిక్ట్ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ అరుణ్ కటారి కార్యక్రమానికి చైర్మన్‌గా వ్యవహరించారు.ప్రత్యేక హార్ట్ హెల్త్ ప్యాకేజ్లో భాగంగా పాల్గొన్న వారికి ఉచిత షుగర్ టెస్ట్, ఈసీజీ , 2డి ఎకో ప్రత్యేక ప్యాకేజ్ సేవలు అందించారు. డాక్టర్ గోవింద్ ధూదవ్, సీనియర్ కార్డియాలజిస్ట్ గుండె ఆరోగ్యం, నివారణ చర్యలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై విలువైన సూచనలు అందించారు. సమాజానికి వైద్య సేవలందిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా సత్కరించారు. అలాగే ఆదర్శ హాస్పిటల్ బృందం డిస్ట్రిక్ట్ గవర్నర్‌ను సత్కరించింది.క్లబ్ ప్రెసిడెంట్ లయన్ మైదం శివకాంత్ పటేల్ తో పాటు బట్టు వినోద్ మెతుకు కృష్ణ చైతన్య ముక్క శరత్ కృష్ణ ఐతా సూరజ్ సింగమరాజు సనా వేణు గుడిసె రాజేంద్ర ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, గుండె సంబంధిత ప్రమాద కారకాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన గుండె ఆరోగ్యాన్ని సాధించవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులు, ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యం, లయన్స్ సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ సమాజ సేవలో భాగంగా ప్రజా ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించిన అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు.

పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన ఏసీపీ

చిగురు మామిడి సెప్టెంబర్ 29,రవీందర్ ప్రజా తీర్పు

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను ఏసీపీ విజయ్ కుమార్ మంగళవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి, దర్యాప్తు చేపట్టాలనీ అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. మరియు చిగురుమామిడి మండల కేంద్రంలో ఎస్సై ,ఎస్టీ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ముదిరాజులు దానం చేసే స్థాయికి ఎదగాలి

- నిరుపేద కుటుంబానికి సాయం అందించిన పిఆర్ ముదిరాజ్ సేవా సమితి
- తాళ్ల రవీందర్ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి జిల్లా బాధ్యులు

నర్సంపేట సెప్టెంబర్ 29 ప్రజాతీర్పు ప్రతినిధి కృష్ణ

నర్సంపేట మండలం. మాదన్నపేట గ్రామం ఇటీవల కాలంలో అనారోగ్య రీత్యా వేములపల్లి ఐలయ్య ముదిరాజ్ పరమపదించారు బాధిత కుటుంబ ఆర్థిక స్థితిగతులను పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులకు కొలిపాక నాగరాజు ముదిరాజ్ దండు తిరుపతి ముదిరాజ్ లు తెలియపరచగా స్థానిక గ్రామ కుల పెద్ద మనషులు దండు రాంనర్సయ్య, జల్లి ఐలయ్య ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జినుకల నర్సయ్య సమక్షంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న ఆదేశాల మేరకు తాళ్ల రవీందర్ ముదిరాజ్ 1 క్వింటాల్ బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు అనంతరం పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు లిసింగారపు రామకృష్ణ మాట్లాడుతూ ముదిరాజులు అన్ని గ్రామాల్లో ఐక్యంగా ఉన్నప్పుడు మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవడం సాధ్యం అవుతుంది , విద్యార్థులు యువత అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి అయి ముదిరాజు ల జీవన విధానం మారుతుందని సమాజంలో సముచిత స్థానం దక్కుతుందని అన్నారు జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వ్యవస్థాపకులు పెసరు రాజన్న ఆశీర్వాదం మరియు ముదిరాజ్ దాతల సహకారంతో మాకు చేతనైన సాయాన్ని ముదిరాజ్ నిరుపేద కుటుంబాలకు అందించడమే మా ప్రధాన లక్ష్యమన్నారు ఇట్టి కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్‌లి జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ స్థానిక గ్రామ కుల పెద్దలు దండు రాంనర్సు జల్లి ఐలయ్య మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జినుకల నర్సయ్య మాజీ అధ్యక్షులు మారపాక నర్సయ్య దండు రవి ముదిరాజ్ పోలబోయిన నూతన్ పురుషోత్తం బుచ్చిమల్లు కొలిపాక నాగరాజ్ దండు తిరుపతి పెండ్యాల రాజు ముదిరాజ్ వేముల పల్లి రాజు మానగాని రమేష్ దండు చిరంజీవి ముదిరాజ్ ఐలయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ పథకాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, రీ-సర్వే, సాదాబైనామా, 22-ఎ, భూభారతి, రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి, కళ్యాణలక్ష్మి - షాదిముబారక్, కోర్టు కేసులు, ఆర్ ఉ ఆర్ చట్టం, ఇసుక, భూసేకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారం, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంతో పాటు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు, 22-ఎ కు సంబంధించిన భూ సమస్యలు, భూభారతి ద్వారా అందుతున్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి, అర్హత కలిగిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కోర్టు కేసులు, ప్రభుత్వానికి సంబంధించిన భూ వివాదాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్ ఉ ఆర్ చట్టం క్రింద పెండింగ్‌లో ఉన్న రికవరీ కేసులను సమీక్షించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇసుక నిర్వహణ, రవాణా సంబంధిత అంశాలపై నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, అక్రమ రవాణాకు తావు లేకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించిన కేసులలో రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులు, పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్‌పాండే, అన్ని విభాగాల పర్యవేక్షకులు, మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా నర్సంపేటలో ఘనంగా సృజనాత్మక పోటీలు

- నరేంద్ర మోదీ – నేటి భారతం" అంశంపై విద్యార్థుల అద్భుత ప్రతిభ

నర్సంపేట సెప్టెంబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా, నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రాయింగ్ మరియు స్పీచ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, బిజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి లిసేవా సంకల్ప్ అభియాన్ వరంగల్ జిల్లా కన్వీనర్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. నరేంద్ర మోదీ – ప్రస్తుత భారతదేశం"లి అనే అంశంపై విద్యార్థులు తమ కుంచెతో, తమ మాటలతో అద్భుతంగా ఆవిష్కరించారు. మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, చంద్రయాన్ విజయాలు, యువతకు లభిస్తున్న అవకాశాలను తమ డ్రాయింగుల్లో చూపించారు. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులు చిన్న వయస్సు నుండే దేశం గురించి ఆలోచించాలి. మోదీ లాంటి నాయకుడి స్ఫూర్తితో మీరు కూడా భవిష్యత్తులో దేశానికి సేవ చేయాలి. చదువుతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డా. రాణా ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో..... స్కూల్ కరస్పాండెంట్ పాశికంటి రమేష్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, , మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్,సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్ర బాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్ర చారి,చేను నరేష్, అజీమ్ పాషా,రాజు, కొండ్రా తరుణ్ సాయి,సంగెపు తేజా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఖానాపురం మండలకేంద్రం. మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నర్సంపేట సెప్టెంబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి

ఖానాపురం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భూక్య లిరవి గత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా! అతని కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల భిక్షం రెడ్డి ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు సేకరించి, అతని కుటుంబసభ్యులకు అందించారు. అలాగే పరుచూరి రత్నాకర్ రావు, చదలవాడ బసవకుమార్ లు చెరో 50 కేజీల చొప్పున బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రవి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీని వీడలేదని అన్నారు. అతని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అలాగే రవి మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మేం ఉన్నామంటూ తమవంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, సొసైటీ డైరెక్టర్ లు దేవినేని వేణుగోపాల్ రావు, మర్రి ప్రభాకర్, వార్డు సభ్యులు శాఖమూరి ముఖేష్ చౌదరి, చలిగంటి మల్లికార్జున్, సీనియర్ నాయకులు శాఖమూరి కృష్ణారావు, తోటకూరి రాజు యాదవ్, మాజీ వార్డు సభ్యుడు బోడ స్వామి, గుగులోతు కిరణ్, అంగోతు బొంద్యాలు, భూక్య నాగ, రూప్సింగ్, తారాచంద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



యువత, మత్తుకు చిత్తు కావద్దు

హుస్నాబాద్ సెప్టెంబర్ 29 రవీందర్ ప్రజా తీర్పు

యువత మత్తుకు చిత్తు కావద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిన బూనారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం భారతదేశం అని, అట్టి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో యువత ముఖ్యంగా విద్యార్థులు గంజాయి, సింథటిక్ డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలుపుతూ, మత్తు రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు కృషి సలపాలని తెలిపారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి నైనా దేవి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, బాలరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



అమిరిశెట్టి రాములు గారి మృతికి సంతాపం

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని రాములపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ (మల్లారెడ్డి) గారి తండ్రి శ్రీ అమిరిశెట్టి రాములు గారు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి గారు, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ గారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రీ అమిరిశెట్టి రాములు గారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సర్పంచ్ రాజమని మల్లారెడ్డి గారు, ఏఎంసీ డైరెక్టర్ చెట్ల కిషన్ గారు, ఏఎంసీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్ గారు, చాట్ల విజయం భాస్కర్ ఏఎంసీ డైరెక్టర్ మరియు ఇస్లావత్ రవి నాయక్ గారు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ అంజయ్య గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తరిగొండ రాజు, , అంజయ్య 'పెద్ది రాజు,చిన్న రాజు పుల్కమ్ మల్లయ్య , తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ అమిరిశెట్టి రాములు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

- ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 29:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని వివిధ ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించడంతో పాటు నిల్వ రిజిస్టర్లు, విక్రయ బిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని సూచించారు. ప్రతి అమ్మకానికి రైతులకు తప్పనిసరిగా బిల్లు అందించాలని స్పష్టం చేశారు. అనుమతి లేని కంపెనీల నిల్వలను ఉంచినా, లైసెన్సులో నమోదు కాని కంపెనీల ఉత్పత్తులను అమ్మినా, ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా దుకాణదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఎరువుల దుకాణాలపై తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించినట్లు వ్యవసాయాధికారి ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా రైతుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని మండల ప్రజలంతా కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 29



అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం నుండి లభించే సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎర్రకాటం మంగవ్వ నర్సింహ రెడ్డి కి ప్రభుత్వం నుండి మంజూరు అయిన రెండు లక్షల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును పార్టీ కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా కడారీ తిరుపతి మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అట్టి ఆరోగ్య శ్రీ పథకం కింద లబ్ధి పొందే విలువను పది లక్షల వరకు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదని అర్హులైన పేదలు మెరుగైన చికిత్స చేయించుకున్నవారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందిస్తుందని సీఎం సహాయనిధి అనేది పేదలకు వరం అని అన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్, చెట్ల కిషన్,బాలుసాని శ్రీనివాస్ గౌడ్,నాయకులు సంధి మల్లారెడ్డి,రవి నాయక్,సుంకరి రవి,పూసల తిరుపతి,నీరటి రాజ్ కుమార్ ఉన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల నేతృత్వ సమావేశం

నర్సంపేటరూరల్ , సెప్టెంబర్ 29, ప్రజా తీర్పుప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్‌లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయ ఆర్‌డీ ప్రతినిధి సంగీత, వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వాన్ ఇమ్రాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల గురించి వివరించడానికి బదులుగా, విద్యార్థులే స్వయంగా తమ చదువు, ప్రగతి, ప్రతిభ, చేసిన ప్రాజెక్టులు, సాధించిన విజయాలను తల్లిదండ్రులకు వివరించడం ఈ సమావేశం ప్రత్యేకత అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఉపాధ్యాయులు కేవలం మార్గదర్శకులుగా వ్యవహరిస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను శ్రద్ధగా పరిశీలించి వారి ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తేజావత్ అనిత, జోనల్ కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, వి.పీలు అనూష, మౌనిక, అకడమిక్ డీన్ గణేష్, ఏ.ఓ. గుంపుల చేరాలు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు లేక పంటలు పాయె.. అదనపు ధరలతో బాదుడు ఆయె!

- నర్సంపేటలో ఫర్టిలైజర్ వ్యాపారుల దోపిడీ:
- డి ఏ పి బస్తాపై అదనపు పైసలువసూలుచేస్తున్నారని రైతన్నల ఆగ్రహం

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 29, ప్రజా తీర్పు ప్రతినిధి:

ఒకవైపు ఆశించిన మేర వర్షాలు కురవక, ఎండిపోతున్న పంటలను చూసి కడుపుకోతను అనుభవిస్తుంటే.. మరోవైపు ఎరువుల దుకాణాదారుల అవతారాలు రైతన్నల నడ్డి విరుస్తున్నాయి. నర్సంపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రూ. 1,350 బస్తాకు.. అదనంగా బాదుడు!

?ప్రభుత్వ నిబంధనల ప్రకారం డి.ఎ.పి బస్తా ధర రూ. 1,350 ఉండగా, నర్సంపేటలోని కొన్ని ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలు ప్రింట్ రేటు కంటే అదనంగా డబ్బులు (బస్తాకు రూ. 50 వరకు) వసూలు చేస్తున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు పండక, పెట్టుబడులు రాక దిక్కుతోచని స్థితిలో ఉన్న తమపై ఈ అదనపు భారం ఏంటని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.

మా కష్టాలు తీరేది ఎప్పుడు?

?"కాలం కలసిరాక పంటలు ఆగమైపోతున్నాయి. విత్తనాలు, ఎరువులు కొందామంటే దుకాణాదారులు చెప్పిందే రేటుగా మారింది. అధికారులు పర్యవేక్షించకపోవడంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా అదనపు పైసలు గుంజుతున్నారు. రైతన్నల జీవితాలు బాగుపడేది ఎప్పుడు? మా కష్టాలు తీరేది ఎప్పుడు?" అని పలువురు రైతులు ఆవేదనతో వాపోతున్నారు.

అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి!

?అదనపు ధరలకు ఎరువులు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్న ఫర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రజలు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్సులను రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని నర్సంపేట పరిసర ప్రాంతాల రైతన్నలు వేడుకుంటున్నారు.



బీసీ రిజర్వేషన్లకై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలి నిరసన ప్రదర్శన

దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 సెప్టెంబర్ 2026

మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో ని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని గత 40 సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో మా ఉద్యమాన్ని గౌరవించిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి పంపించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు 1996, 2006 ,2010 లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానం చేసి పంపించినా 2014 తర్వాత అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ రెండు రాష్ట్రాలు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అంశంపై తీర్మానం చేసి పంపించాయి. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం లేదు ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణ చేసిన ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై ఒక్కసారి రాజ్యాంగ సవరణ చేసి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్న ము దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్నాచట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నాం ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీల ఉద్యమకాంక్షను గుర్తించకపోవడం బాధాకరం కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును బూచిగా చూపిస్తూ బీసీలు రిజర్వేషన్ కావాలని ఉద్యమాలు చేస్తుంటే సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ అని బూచిగా చూపిస్తూ రాజ్యాంగ సవరణ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తామని దీని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించి పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా మా జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం . లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం నాయకులు సీనియర్ న్యాయవాది అరె లచ్చన్న , గజ్జెల్లి వెంకటయ్య, శాఖపురం బీమాసేన్,పెద్దపెల్లి సూరయ్య పెద్దల చంద్రకాంత్ ,అంకం సతీష్ కీర్తి భిక్షపతి ,పోశం, వేముల కిరణ్ పిట్టల దశరథం, రవిశంకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020